క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆదిలాబాద్‌రూరల్: బేల 33 కేవీ ఫీడర్ నిర్మాణ పనుల నేపథ్యంలో ఆదిలాబాద్ రూరల్ మండలంలోని బంగారుగూడ ఫీడర్ పరిధిలోని గ్రామాలకు ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్‌శాఖ అధికారి తిరుపతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పరామర్శ

నేరడిగొండ: మండలంలోని సావర్గాం గ్రామానికి చెందిన మద్దెల రాజన్న ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ శనివారం వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

బోథ్: మండలంలోని బిర్లాగొంది గ్రామానికి చెందిన రాథోడ్ బీంజీ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ అధ్యాపకులు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

క్రీడలతో స్నేహభావం



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

ఇచ్చోడ: క్రీడలతో క్రీడాకారుల్లో స్నేహభావం పెంపొందుతుందని నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్‌జాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గిరిజన గురుకుల బాలుర పాఠశాల మైదానంలో ఇచ్చోడ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభించి మాట్లాడారు. క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న యువతకు అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతం రెడ్డి, ఇచ్చోడ ఉప సర్పంచ్ లోక శిరీష్‌రెడ్డి, శాంతపూర్, నవేగావ్ సర్పంచులు తిరుమల్‌గౌడ్, పాండురంగ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



మద్దతు తెలుపుతున్న జెడ్పీటీసీ పుష్పలత

ఇంద్రవెల్లి: వీవోఏల సమస్యలు పరిష్కరించాలని జెడ్పీటీసీ ఆర్క పుష్పలత కోరారు. శనివారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయాన్ని సందర్శించి వీవోఏల సమ్మెకు మద్దతు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి నెలకు రూ. 26 వేల వేతనం అందించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు దిపక్‌సింగ్ షేకవత్, ఆరెల్లి రాజలింగు, మరప రాజు, షేక్ ఫెరోజ్, కోట్నాక్ భారిక్‌రావ్ పాల్గొన్నారు.

పోటీకి అనుగుణంగా సన్నద్ధం కావాలి



సభ్యులను సన్మానిస్తున్న రాజేశ్వర్

ఎదులాపురం: ప్రస్తుతం అన్ని రంగాల్లో పోటీ పెరిగిందని పోటీకి అనుగుణంగా విద్యార్థులు సన్నద్ధం కావాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ కొత్తవార్ అన్నారు. తెలంగాణ ఆర్యవైశ్య టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక్ చౌక్‌లోని సరస్వతి శిశుమందిర్‌లో నిర్వహిస్తున్న పాలిసెట్ ఉచిత శిక్షణను ఆయన సందర్శించారు. ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు వెంకన్న, పాల్తె ప్రసాద్, విలాస్, వామన్, కృష్ణ, శ్రీనివాస్, చంద్రశేఖర్, మహేశ్, అజయ్, సునీల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫోన్ అప్పగించిన ఎస్సై



బాధితుడికి ఫోన్ అందజేస్తున్న ఎస్సై

నేరడిగొండ: మండలంలోని నాగమల్యాల్ గ్రామానికి చెందిన సెడ్మకె లోక్‌రాజ్ ఇటీవల తను ఫోన్ పోగొట్టుకున్నాడు. అదేరోజు నేరడిగొండ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా రికవరీ చేసి, శనివారం ఎస్సై సాయన్న బాధితుడికి ఫోన్ అందజేశారు.

ఆదిలాబాద్‌కు నయా లుక్



ఐలవ్ ఆదిలాబాద్ సెల్ఫీ పాయింట్



పట్టణంలోని అంబేద్కర్ చౌక్



ఏసీపీ క్లాడింగ్‌తో ఆకట్టుకునేలా ముస్తాబైన వినాయక్‌చౌక్

పచ్చని పచ్చిక బయళ్లు.. వివిధ రకాల పూల మొక్కలు.. చుట్టూ.. ఫెన్సింగ్ గ్రిల్స్, జిగేల్‌మనే వెలుగులతో ఆదిలాబాద్ పట్టణంలోని ప్రధాన కూడళ్లు నూతన శోభను సంతరించుకుంటున్నాయి. స్వాతంత్య్ర సమరయోధుల విగ్రహాలతో సుందరంగా ముస్తాబైన చౌక్‌లు ఆకట్టుకుంటున్నాయి. రెండేళ్ల కిందట పనులను ప్రారంభించగా.. ఐదు చౌక్‌ల్లో పనులు పూర్తయ్యాయి. పలు చౌక్‌లను ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో ఇప్పటి వరకు ఐలవ్ ఆదిలాబాద్ సెల్ఫీపాయింట్, బాబు జగ్జీవన్ రాం చౌక్, అంబేద్కర్ చౌక్, కొండా లక్ష్మణ్ బాపూజీచౌక్, వినాయక్‌చౌక్‌లను అందంగా తీర్చిదిద్దారు. ప్రధానంగా వినాయక్‌చౌక్ కూడలి పైభాగంపై గ్లోబు ఆకారాన్ని ఏర్పాటు చేయడంతో పాటు దాని చుట్టూ ఏసీపీ క్లాడింగ్‌తో తీర్చిదిద్దిన కూడళి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. – కైలాస్‌నగర్



బాబు జగ్జీవన్‌రాం చౌక్

కాంగ్రెస్ సంబురాలు



బోథ్: టపాసులు పేల్చుతున్న నాయకులు



ఇంద్రవెల్లి: సంబురాల్లో కాంగ్రెస్ నాయకులు

బోథ్: కర్ణాటకలో అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ గెలుపొందడంతో బోథ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. బస్టాండ్ వద్ద పీసీసీ సభ్యులు వన్నెల అశోక్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఇందులో నియోజకవర్గ కన్వీనర్ చంటి, ఆడె గజేందర్, మహేందర్, సత్యనారాయణ, మల్లేశ్, శ్రీకాంత్‌రెడ్డి, సల్ల రవి, నాగభూషణం పాల్గొన్నారు.

సిరికొండ: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ విజయం సాధించడంతో స్థానిక నాయకులు టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. మండలాధ్యక్షుడు షేక్ ఇమామ్ మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మహ్మద్ రంజాన్, కంచం లక్ష్మణ్, బొడ్డు నవీన్, దేవి, ప్రవీణ్, షేక్ ఇమామ్, రోహిదాస్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో ఉట్నూర్ జెడ్పీటీసీ రాథోడ్ చారులత, సోమోరే నాగోరావ్, గాయక్‌వాడ్ దిలిప్, పవార్ దూదిరాం, పీరాజీ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి టపాసులు కాల్చారు. జై కాంగ్రెస్ అని నినాదాలు చేస్తూ.. అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ భొజ్జు పటేల్, మాణిక్‌రావు, రాజేశ్వర్, లాజర్, సలీం, జైవంత్, దేవానందం, జావిద్, అహ్మద్, ఖయ్యూం, సయ్యద్‌నిసార్, సర్పంచ్ ఆత్రం రాహుల్ రవి, నరేశ్, రాజు, మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

● తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చెబుతుందని జెడ్పీటీసీ చారులత రాథోడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో శనివారం సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భరత్ చౌహాన్, ప్రభాకర్, పుర్క బాపురావు, సర్పంచ్ సునీల్‌జాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలో జెడ్పీటీసీ మల్లేపూల నర్సయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జల్కే పాండురంగ్, మాజీ ఎంపీటీసీ కానిందే ఉద్ధవ్, ఇర్ల శివుడు, పద్వల్ రాజు, రవి, నగేశ్, సూర్యవంశీ, నాందేవ్ పాల్గొన్నారు.

జైనథ్: మండల కేంద్రంలో జాతీయ రహదారిపై కాంగ్రెస్ నాయకులు టపాసులు పేల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. 2024లో రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

బేల: మండల కేంద్రంలోని మార్కెట్ కూడలిలో జాతీయ రహదారిపై సంబురాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చి, ఒకరికి మరొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, మండల అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్, గుండవార్ సంజయ్, వాంఖడే వామన్, దేవతాళే విశల్, రూప్‌రావు పాల్గొన్నారు.

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



సంబురాలు జరుపుకుంటున్న నాయకులు

ఇచ్చోడ: తెలంగాణలో కూడా అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఇచ్చోడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిముద్‌ఖాన్ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో మండల కేంద్రంలో టపాకాయలు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు నారాయణ్‌రెడ్డి, కొత్తూరి లక్ష్మణ్, భీమన్న, జాహెద్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

ఇంద్రవెల్లి: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. శనివారం మండలంలోని గిన్నేర గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మానసభలో మాజీ ఎంపీ గోడం నగేశ్‌తో కలిసి పాల్గొన్నారు. ముందుగా మండల కేంద్రం నుంచి గిన్నేర వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. ప్రతీ గ్రామంలో రోడ్లు వేయడం జరిగిందన్నారు. ప్రతిపక్షాల నాయకులను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం శేఖర్, మహ్మద్ జునైద్, మెస్రం భీంరావ్, మెస్రం ఇస్తారి పటేల్, మెస్రం దుర్గు, ఆత్రం మాన్కు, తదితరులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న జెడ్పీచైర్మన్ జనార్దన్

చెక్కులు పంపిణీ

బోథ్: బోథ్ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆదిలాబాద్‌లోని తన నివాసంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు శనివారం పంపిణీ చేశారు. మొత్తం 67 మంది లబ్ధిదారులకు రూ.17 లక్షల 10 వేల 500ల విలువైన చెక్కులు అందించారు. పేదవారికి సీఎం రిలీఫ్ ఫండ్‌తో కొంత ఆసరా ఉంటుందన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందడంపై హర్షం

ఆదిలాబాద్‌అర్బన్: తలమడుగు మండలం రుయ్యడి గ్రామానికి చెందిన అరుగుల శ్రీనివాస్ డాక్టరేట్ పొందడం పట్ల ఆదిలాబాద్ పట్టణ వాకింగ్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆదిలాబాద్‌లో శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీలో గణిత శాస్త్రంలో డాక్టరేట్ పొందడం హర్షనీయమన్నారు. జెడ్పీటీసీ గణేశ్‌రెడ్డి, మేకల మల్లన్న, సాయి నిశేఖర్, గోవర్ధన్‌రెడ్డి, కొప్పుల రమేశ్, లక్ష్మారెడ్డి, స్వామిరెడ్డి పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. తప్పిన ప్రమాదం

నేరడిగొండ: మండలంలోని వడూర్ గ్రామం నుంచి నేరడిగొండకు వస్తుండగా ఆటో బోల్తా పడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ప్రతిరోజు వడూర్ నుంచి నేరడిగొండకు పలు ఆటోలు ప్రయాణికులతో నడుస్తుంటాయి. ఎప్పటిలాగే శనివారం సుమారు 10మంది వరకు ప్రయాణికులు ఆటోలో నేరడిగొండకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఘాట్ సెక్షన్ వద్ద ఆటో టైర్ పంక్చర్ కావడంతో లోయలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఎవరికి ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోకపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

విద్యార్థులకు సన్మానం

ఆదిలాబాద్‌అర్బన్: ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన ఆదిలాబాద్ రూరల్ మండలం పొచ్చెర గ్రామానికి చెందిన గాడిచర్ల సంధ్యరాణి రవీందర్ దంపతుల కూతురు రోషిణిని విశ్వబ్రాహ్మణ సంఘం ఆదిలాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చంద్రమౌళి, నర్సింలు, స్వామి, దశరథ్, హనుమండ్లు, వెంకటస్వామి, రవి, అశోక్, పురుషోత్తం, కృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

తాంసి: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను శనివారం టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు వన్నెల అశోక్ సన్మానించారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సత్కారించారు. కార్యక్రమంలో నాయకులు రాంరెడ్డి, రాముణ్ణ యాదవ్, కృష్ణ, వన్నెల నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

● భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి గ్రామానికి చెందిన రేణికుంట్ల లక్ష్మీ, శ్రీనివాస్‌ల కుమార్తె మానస పదో తరగతి పరీక్షల్లో 9.0 జీపీఏ సాధించింది. దీంతో శనివారం జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నాయకులు కిష్టయ్య, నర్సింహులు, స్వామి దశరథ్, శ్రీనివాస్, సుభాష్ పాల్గొన్నారు.

దివ్యాంగుల కాలనీ ఏర్పాటు చేయాలి



దరఖాస్తులు చూపుతున్న దివ్యాంగులు

ఆదిలాబాద్‌అర్బన్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో దివ్యాంగుల కాలనీ ఏర్పాటు చేయాలని దివ్యాంగుల హక్కుల జాతీయవేదిక నాయకులు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులుగా పట్టణంలోని గాంధీపార్కులో కాలనీ ఏర్పాటు చేయాలని దివ్యాంగుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈవిషయమై జిల్లా కలెక్టర్‌ను కలవనున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ ఇమ్రాన్, ఫైసల్ అహ్మద్, సయ్యద్ సాజిద్, మోసీన్, ఆరీఫా, ముస్తాఫా, శాకీర్, అంజద్ పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. ప్రమాదకరంగా గుంతలు



ఇచ్చోడ: మండల కేంద్రంలో ఆర్అండ్‌బీ ప్రధాన రోడ్డులో అటవీశాఖ కార్యాలయం ఎదుట భారీ గుంత ఏర్పడింది. ప్రతీరోజు వందలాది బస్సులు, ఇతర వాహనాలు తిరుగుతుంటాయి. గుంత వద్ద ప్రమాదాలు జరుగుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

– సంబంధిత అధికారి: సునీల్, ఆర్అండ్‌బీ, డీఈ, ఫోన్: 84649 60600

'సోనీ ఆత్మహత్య ప్రభుత్వ హత్యే'



మాట్లాడుతున్న బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మహేందర్

ఆదిలాబాద్‌రూరల్: వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం రంగాపూర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరి సోనీ ఆత్మహత్య ప్రభుత్వ హత్యేనని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్ ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో మాట్లాడారు. వారి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. సమావేశంలో ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షురాలు మెస్రం మీనా, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సురేశ్, బోథ్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ సృజన్, పోచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

ఇచ్చోడ: జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరి సోని మృతికి బీఆర్ఎస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీఎస్పీ బోథ్ నియోజకవర్గం ఇన్‌చార్జి మెస్రం జంగుబాబు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడారు. సమ్మె చేస్తున్న కారణంగా ఉద్యోగం నుంచి తొలగిస్తారని మనస్తాపం చెంది పంచాయతీ కార్యాలయంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందన్నారు. ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించి వారి కుంటుబాన్ని ఆదుకోవాలన్నారు. సమావేశంలో బోథ్ అసెంబ్లీ అధ్యక్షుడు చిలుమూరి పంచాక్షరి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కామ్రే పోశెట్టి పాల్గొన్నారు.

ప్రతీగింజ కొనుగోలు చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ నాయకురాలు సుహాసినిరెడ్డి

ఆదిలాబాద్: జొన్న పంటను పండించిన రైతుల వద్ద నుంచి ప్రభుత్వం ప్రతీగింజ కొనుగోలు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసిని రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో శనివారం మాట్లాడారు. ఎకరానికి కేవలం ఐదు క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం పరిమితి విధించడం సరికాదన్నారు. ప్రైవేట్ దళారుల వల్ల రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ప్రతీ గింజ కొనుగోలు చేస్తామని బీఆర్ఎస్ నాయకులు ప్రగల్భాలు పలికారని, అయితే ప్రస్తుతం నిబంధనలు విధించడం ఏంటని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు అశోక్ రెడ్డి, క్రాంతికుమార్, సతీశ్‌రెడ్డి, తోకల నరేశ్, ముఖీమ్, నవీన్ వర్మ, అశ్విన్, అశాంత్, ఋతిక్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీలకు స్పందన కరువు



ఇందిరా ప్రియదర్శిని స్టేడియం

- ఆసక్తి చూపని క్రీడాకారులు
- వచ్చిన దరఖాస్తులు అంతంత మాత్రమే

ఆదిలాబాద్‌రూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్– 2023 పేరుతో మండలస్థాయి క్రీడ పోటీలు నిర్వహించనుంది. ఇందులో భాగంగానే ఆదిలాబాద్ రూరల్ మండలస్థాయి క్రీడ పోటీలను ఈనెల 15 నుంచి 17 వరకు జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, రన్నింగ్ క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. ఆయా క్రీడలకు 15 సంత్సరాల నుంచి 36 సంవత్సరాల లోపు వయస్సు గల వారు దరఖాస్తు చేసుకోచ్చు.

దరఖాస్తులు అంతంతే..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సీఎం కప్– 2023 మండలస్థాయి క్రీడలకు మండలం నుంచి అంతంత మాత్రమే దరఖాస్తులు వచ్చాయి. మండలంలో మొత్తం 34 గ్రామ పంచాయతీలు ఉండగా.. ఇందులో వాలీబాల్‌కు 15 జట్లు, నిల్ జాదవ్, కబడ్డీకి 5 జట్లు దరఖాస్తు చేసుకోగా.. 100 మీటర్ల రన్నింగ్‌కు ఐదుగురు, 400 మీటర్ల రన్నింగ్‌కు నాలుగురు మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం



సీఎం కప్– 2023 మండల స్థాయి క్రీడలను ఈనెల 15 నుంచి నిర్వహించనున్నాం. యువత దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని సర్పంచ్, సంబంధిత పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించాం. దరఖాస్తుకు మరో రెండు రోజులు గడువు ఉంది.

– లక్ష్మీకాంత్‌రావ్, ఎంపీడీవో, ఆదిలాబాద్‌రూరల్

దరఖాస్తులు ఇలా..

మండలంలోని ఖానాపూర్, ధర్‌లోద్దీ, హత్తిగుట్ట, ఖండాల, లోహర, పెద్దమలే బోరిగాం, కచికంటి, తంతోలి, చిట్యాల్‌బోరి, వాన్‌వాట్, యాపల్‌గూడ, యశ్వంత్‌గూడ గ్రామాల నుంచి క్రీడాకారులు సీఎం కప్ క్రీడలకు దరఖాస్తు చేసుకున్నారు. చాందా (టి), లాండసాంగ్వి, అర్లి (బి), భీంసరి, రామాయి, న్యూ రాంపూర్, లోకారి, మామడిగూడ, లింగుగూడ గ్రామ పంచాయతీలలో క్రీడకారులు ఉన్నప్పటికీ ఒక్క దరఖాస్తు కూడా రాలేదు.